
చాపాడు: కుందూనదిని పరిశీలిస్తున్న అధికారులు


ప్రొద్దుటూరు : పెన్నానది వద్ద ఆర్డీవో సాయిశ్రీ


రాజుపాళెం : రోడ్డుపైనే ఉన్న మొక్కజొన్న


పోరుమామిళ్ల చెరువును పరిశీలిస్తున్న ఆర్డీవో, తహశీల్దారు

ఒకటే వాన..!

మొంథాతో జిల్లావ్యాప్తంగా వర్షాలు ● తుఫానును ఎదుర్కొనేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

- 106 పునరావాస కేంద్రాలు ఏర్పాటు
- బుగ్గవంక నుంచి నీటి విడుదల
- నేడూ పాఠశాలలకు సెలవు
- వర్షాల నేపథ్యంలో సాగునీటి వనరులపై హైఅలర్ట్
- కోతకు గురికాకుండా, గండ్లు పడకుండా ముందస్తు చర్యలు
- జిల్లా సరాసరి వర్షపాతం 21.1 మి.మీ
- కాశినాయనలో అత్యధికంగా 58.8 మి.మీ నమోదు

(కడప-ఆంధ్రజ్యోతి): మొంథా తుఫానుతో సోమవారం ఉదయం నుంచి ఆకాశం మబ్బులేసుకుని చిరుజల్లులు కురవగా.. మంగళవారం వేకువజాము నుంచే జిల్లా వ్యాప్తంగా వర్షాలు మొదలయ్యాయి. మధ్యాహ్నం నుంచి వర్షం తీవ్రత క్రమంగా ఎక్కువైంది. ఇక సాయంత్రం 4గంటల సమయానికి జిల్లా సరాసరి 21.1 మి.మీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా కాశినాయనలో 86.6 మి.మీ నమోదైంది. నాలుగు రోజుల క్రితం కురిసిన వర్షాలకు నదీ పరివాహక వ్యవసాయ బోర్ల కింద సాగులో ఉండి కోతకు వచ్చిన వరి పంట నేలకొరిగింది. దీంతో పాటు మొలక దశలో ఉన్న మినుము, పత్తి, ఇతర పంటలు దెబ్బతిన్నాయి. వెంటనే మొంథా మహమ్మారి రావడంతో రైతులు కలవరపాటుకు గురవుతున్నారు. వర్షాల నేపథ్యంలో బుధవారం జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటిస్తూ కలెక్టర్ మంగళవారం ఆదేశాలు చేశారు.

సర్వం సిద్ధం

తుఫాను తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం చేయడంతో జిల్లా అధికార యంత్రాంగం అలర్ట్ అయింది. వర్షం నీరు నిల్వ ఉండకుండా, చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు తెగిపోకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టారు. సీకేదిన్నె మండల పరిధిలో ఉన్న బుగ్గవంక ప్రాజెక్టు ప్రభావం కడపపై తీవ్రంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ శ్రీధర్ బుగ్గవంక ప్రాజెక్టును మంగళవారం పరిశీలించారు. ప్రాజెక్టు సామర్థ్యం, ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో, ఏదైనా ఘటన జరిగితే జరిగితే ఎఫెక్ట్ తదితర విషయాలపై ఆరా తీసి అలర్ట్‌గా ఉండాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. గతంలో బుగ్గవంకలో వరద రావడంతో కడప నగరంలో జనాలు తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో ముందు జాగ్రత్తగా బుగ్గవంక నుంచి నీటిని వదిలారు. తెలుగుగంగ ప్రాజెక్టు పరిధిలో బద్వేలు, మైదుకూరు నియోజకవర్గంలో సుమారు 250 చెరువులున్నాయి. బద్వేలు నియోజకవర్గంలోనే 170 ఉన్నాయి. వీటిలో 140 చెరువులను పూర్తిస్థాయిలో నింపారు. తుఫాను ఇక్కడే ఎక్కువగా ఉంది. దీంతో అక్కడ చెరువులు, ప్రాజెక్టులపై ప్రత్యేకదృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్ మంగళవారం పోరుమామిళ్ల చెరువును పరిశీలించి, తెలుగుగంగ ఇతర ప్రాంతాల నుంచి వచ్చే నీటిని నిలుపుదల చేశారు. ఎల్ఎస్‌పీని పరిశీలించారు.

జిల్లావ్యాప్తంగా వర్షాలు


తుఫాను కారణంగా జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. పోరుమామిళ్లలో వరి పైరు నీట మునిగింది. ముద్దంవారిపల్లె సమీపంలో చిన్న చిన్న కుంటలు ఉప్పొంగి ప్రవహించాయి. పోరుమామిళ్ల చెరువుకు నీరు సమృద్ధిగా రావడంతో గత అనుభవ దృష్ట్యా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండు చెరువులా మారింది. వర్షం కారణంగా గోపవరం మండలంలోని మడకలవారిపల్లె, శ్రీనివాసపురం, సంద్రపల్లె గ్రామాల్లో సాగులో ఉన్న వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. జమ్మలమడుగులోని గొరిగెనూరు, ధర్మాపురం వరిపంట దెబ్బతినగా దువ్వూరు మండలంలోని బాలాయపల్లెలో ఇటీవల సాగు చేసిన ఉల్లి పంట నీట మునిగింది. రాజోలి ఆనకట్టకు నీటి మట్టం పెరుగుతోంది.

కూలుతున్న మిద్దెలు


వర్షం కారణంగా పాతమిద్దెలు కూలుతున్నాయి. కాశినాయన మండలంలోని ఇటుకలపాడులో మట్టిమిద్దె కూలిపోగా, వల్లూరు మండలంలోని కొత్తపల్లె, వల్లూరులో రెండుమిద్దెలు పడిపోయాయి. ఖాజీపేటమండలంలోని భూమయ్యగారిపల్లెలో 2 ఇళ్లు కూలాయి. అయితే ఎలాంటి నష్టం జరగలేదు.


రాజుపాళెం : నీట మునిగిన నువ్వుల పంట


బుగ్గవంక డ్యాంను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి


పోరుమామిళ్ల : ఎగువపల్లె గ్రామ సమీపంలో బ్రిడ్జిపై ప్రవహిస్తున్న ఎల్లవపల్లె వాగు



బుగ్గవంక డ్యాం గేట్లు ఎత్తడంతో కడప నగరంలో బుగ్గవంకలో నీటి ప్రవాహం


బి.కోడూరు : ఎగువ సగిలేరు నుంచి దిగువ సగిలేటికి నీరు వదిలిన దృశ్యం

పునరావాస కేంద్రాలు ఏర్పాటు

మొంథా తుఫాను ప్రభావం జిల్లాలో 84 గ్రామాలపై ఉండనుంది. దీంతో 17,060 కుటుంబాలలో 65,237 మంది నిర్వాసితులుగా మారనున్నారు. వీరికోసం అధికారులు ముందస్తుగా 106 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు.

- బద్వేలు రెవెన్యూ డివిజన్‌లో 15 గ్రామాల్లో 25,157 కుటుంబాలపై తుఫాను ఎఫెక్ట్ పడనుంది. ఇక్కడ నుంచి 1872 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు.
- జమ్మలమడుగులో 13,043 కుటుంబాల్లో 49,459 మందిపై తుఫాను ఎఫెక్ట్ పడనుంది. దీంతో 31 షెల్టర్లు ఏర్పాటు చేశారు. మంగళవారం సాయంత్రానికి 49,459 మందినీ పునరావాస కేంద్రాలకు తరలించారు.
- కడప డివిజన్‌లో 21 ప్రాంతాల్లో 1,200 కుటుంబాల్లో 4,598 మందిపై ఎఫెక్ట్ పడనుంది. వీరిలో 2,058 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు.
- పులివెందుల డివిజనులో 17 గ్రామాల్లో 600 కుటుంబాలలోని 3,264 మందికి 17 కేంద్రాలు ఏర్పాటు ఏర్పాటు చేసి అందరినీ అక్కడకు తరలించారు.


దువ్వూరు మండలం బాలాయపల్లెలో నీట మునిగిన చిన్నబళ్లారి ఉల్లి పొలం

మొంథా తుఫాను ప్రభావంతో రోజంతా వాన కురుస్తూనే ఉంది. ఈ తుఫాను తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించింది. దీంతో నాలుగురోజులుగా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి కుమారుడి పెళ్లి నిమిత్తం ఈ నెల 29 వరకు సెలవు పెట్టారు. అయితే మొంథా తీవ్రంగా ఉండనున్నట్లు వాతావరణశాఖ హెచ్చరించడంతో కలెక్టర్ సోమవారం రాత్రే కడపకు వచ్చేశారు. జిల్లాలో ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం ఉండడంతో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ముఖ్యంగా రిజర్వాయర్లు, చెరువులపై ప్రత్యేక దృష్టి సారించింది. తుఫాను తీవ్రత నేపథ్యంలో బుధవారం జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు.

మండలాల వారీగా వర్షపాతం మి.మీలలో..

కాశినాయన	86.6
పోరుమామిళ్ల	85.6
గోపవరం	76.2
కలసపాడు	66.8
బి.కోడూరు	62.8
బి.మఠం	62.4
బద్వేలు	59.2
అట్లూరు	51.6
మైదుకూరు	49.4
దువ్వూరు	42.4
ఖాజీపేట	42.2
రాజుపాలెం	36.4
చాపాడు	35.2
సిద్దవటం	34.4
చెన్నూరు	33.4
ఒంటిమిట్ట	28.0
కడప	26.4
చింతకొమ్మదిన్నె	24.4
ప్రొద్దుటూరు	23.8
వల్లూరు	23.6
కమలాపురం	21.2
ఎర్రగుంట్ల	21.2
పెండ్లిమర్రి	19.8
జమ్మలమడుగు	19.4
పెద్దముడియం	17.8
వీఎన్‌పల్లె	14.4
మైలవరం	11.2
పులివెందుల	11.0
వేంపల్లె	10.6
చక్రాయపేట	10.4
సింహాద్రిపురం	10.4
వేముల	9.0
కొండాపురం	7.8
ముద్దనూరు	7.2
లింగాల	6.4
తొండూరు	5.6

మఠాధిపతి నియామకం కోసం
అభిప్రాయ సేకరణ

బ్రహ్మంగారిమఠం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం బ్రహ్మంగారిమఠానికి మఠాధిపతి నియామకానికి మంగళవారం దేవదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ చేపట్టారు. వీరభోగ వసంత వెంకటేశ్వరస్వామి శివైక్యం చెందడంతో దాదాపు నాలుగుసంవత్సరాల నుంచి మఠాధిపతి అంశంపై కుటుంబ సభ్యుల్లో ఐక్యత లేక కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో కోర్టు ఆరు వారాల్లో దీనిని పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో మంగళవారం చేపట్టిన అభిప్రాయ సేకరణకు స్వామివారి భక్తులు, శిష్యులు, కందిమల్లయ్యపల్లె ప్రజలు వానను కూడా లెక్క చేయకుండా వచ్చి ఆధార్‌కార్డు, అర్జీ రూపంలో తమ అభిప్రాయాలను అందించారు. అనంతరం దేవదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ విలేకరులతో మాట్లాడుతూ ఈ రోజు వచ్చిన అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలించి ధార్మిక పరిషత్‌కు అందిస్తామని 90 రోజుల్లోపు మఠాధిపతి నియామకాన్ని పూర్తి చేస్తామని అన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న మారుతీ మహాలక్షుమ్మ

కాగా.. మఠాధిపతి విషయంలో దేవదాయ శాఖ అధికారులు చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ సక్రమంగా, ధర్మంగా జరగలేదని వీరభోగ వసంత వెంకటేశ్వస్వామి భార్య మారుతీ మహాలక్షుమ్మ అన్నారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో తమకు అన్యాయం జరిగిందని వాపోయారు. త్వరలోనే కోర్టుకు వెళతామన్నారు.


తుఫానులోనే అభిప్రాయాలు తెలపడానికి బారులు తీరిన ప్రజలు

నేడు హిందూపురం-మచిలీపట్నం రైలు రద్దు

కడప ఎర్రముక్కపల్లె, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): హిందూపురం నుంచి మచిలీపట్నం వరకు ఎర్రగుంట్ల మీదుగా వెళ్లే (నెం 17216) రైలు బుధవారం రద్దు అయిందని కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తెలిపారు. ప్రయాణికులు ఈ మేరకు తమ ప్రయాణ ప్రణాళికలను సవరించుకోవాలని సూచించారు.

సహాయక చర్యలపై దృష్టి సారించాలి

- టెలీకాన్ఫరెన్స్‌లో అధికారులకు కలెక్టర్ ఆదేశాలు



కడప కలెక్టరేట్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండడంతో సహాయక చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. మొంథా తుఫాన్ వర్షాలను ఎదుర్కొనే సహాయక చర్యలు, సంసిద్ధతపై జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, జిల్లా స్థాయి అధికారులతో కలసి మంగళవారం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ కురుస్తున్న వర్షాలకు ఎలాంటి ప్రాణ, ఆస్తి, పంట నష్టాలు జరగకుండా అధికారులు అత్యవసర సహాయక చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని నదులు, రిజర్వాయర్లలో నీటిమట్టం పెరిగిందన్నారు. ఇంకా వరద నీరు పెరిగే అవకాశాలుండడంతో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. రిజర్వాయర్లు, చెరువులపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. చెరువులకు గండ్లు పడకుండా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు నిరంతరం నిఘా ఉంచాలన్నారు. రెవెన్యూ డివిజన్ల వారీగా కంట్రోల్ రూములు, తాత్కాలిక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. వరద సహాయక చర్యల కోసం ప్రత్యేక రక్షణ సిబ్బంది, రెస్క్యూ టీము, ఫైర్ సిబ్బంది, బోట్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జనరేటర్లు, మంచినీటి ప్యాకెట్లు, ఆహార ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులు, పీహెచ్‌సీ వైద్యాధికారులు అత్యవసర సేవలందించేందుకు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాలో ఎక్కడా పారిశుధ్య సమస్య తలెత్తకూడదని, తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వ్యవసాయ, ఉద్యాన పంటల సాగు చేసే రైతులను అప్రమత్తం చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని చూడాలన్నారు. ప్రాజెక్టుల నీటి మట్టంపై ఎప్పటికప్పుడు సమాచారం అందివ్వాలన్నారు. జిల్లా అధికారులు మొదలు గ్రామ స్థాయి సచివాలయ సిబ్బంది వరకు వారి కార్యాలయాల్లో అందుబాటులో ఉండాన్నారు.

అక్రమ భూ రిజిస్ట్రేషన్లు రద్దు



(కడప-ఆంధ్రజ్యోతి): వైసీపీలోని కొందరు నేతలు భూకబ్జాలకు కేరాఫ్‌గా నిలుస్తారు. కోట్లాది రూపాయల విలువ చేసే భూములను తమ చేతికి మట్టి అంటకుండా కొట్టేయడం కొందరు వైసీపీ నేతల ప్రత్యేకత. అందులో కమలాపురం బ్యాచ్ తీరే వేరు. ఆ బ్యాచ్ సీకేదిన్నె పరిధిలోని రింగురోడ్డులో ఉన్న కోట్లాది రూపాయల విలువ చేసే కార్పొరేషన్ ఆస్తులను అడ్డగోలుగా తమ బినామీ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వీటిపై ఫిర్యాదులు రావడంతో కలెక్టర్ శ్రీధర్ ఆ రిజిస్ట్రేషన్లు రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఇవీ రద్దయినవి..

సీకేదిన్నె మండలంలోని చెర్లోపల్లె రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 136/4లో 0.72 ఎకరాలు, 134/2లో 0.37, 158/4లో 2.05, 158/5లో 1.75 ఎకరాలు యాడికి ఎరికలరెడ్డిపేరిట డాక్యుమెంటు నెంబర్ 3080తో రిజిస్టరు అయింది. అలాగే చెర్లోపల్లె విలేజీ 156/2లో 3.02 ఎకరాలు, 158/4లో 2.06 ఎకరాలు ఎదుద్దల బాలస్వామి, ఎద్దుల సురేశ్‌బాబు పేరిట 5725 నెంబరుతో రిజిస్టరు అయింది. ఇక క్రిష్టాపురం రెవెన్యూపొలం 22/3లో 3.89 ఎకరాలు మద్దిబోయిన రమాదేవి పేరిట రిజిస్టరు అయింది. ఇవన్నీ కార్పొరేషన్‌కు చెందిన భూములు. చెర్లోపల్లి విలేజీ సర్వే నెంబర్ 158/2లో 0.85 ఎకరాలు డీకేటీ భూమి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం డీకేటీ భూమి అమ్మకూడదు, కొనకూడదు. అయితే ఇక్కడ రిజిస్టరు చేయించుకున్నారు. వైసీపీ నేతలు కడపకు చెందిన మాజీ సీఎం జగన్ బంధువుల పేరిట 14.50 ఎకరాల భూమిని రిజిస్టరు చేసుకున్నారు. వీటన్నింటిపైనా ఫిర్యాదులు రావడంతో కలెక్టర్ ఈ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని ఆదేశించారు. దీంతో సీకేదిన్నె తహశీల్దారు నాగేశ్వర్‌రావు కడప రూరల్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అడ్డగోలుగా రిజిస్టరు చేసుకున్న వాటిని రద్దు చేయించారు.

ఆంధ్రజ్యోతి
ఉద్యోగ అవకాశములు
ఆంధ్రజ్యోతి దినపత్రిక ఆఫీసు ఎలక్ట్రికల్ విభాగం నందు కడపలో పనిచేయుటకు ఈ దిగువ తెలిపిన సిబ్బంది కావలెను.
ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ : ఇండస్ట్రియల్ మరియు ప్రింటింగ్ రంగంలో పి.ఎల్.సి. సర్క్యూట్స్ (P.L.C. Circuits) మరియు జనరేటర్, యూపియస్ (UPS) నందు కనీసం 5 సం. ల అనుభవం కలిగిన వారై ఉండాలి.
అర్హత : డిప్లమా ఎలక్ట్రికల్, బి.టెక్ (EEE)
ఆసక్తి గల అభ్యర్థులు దిగువ చిరునామాలో 01-11-2025 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 4.00 గం॥ల వరకు జరుగు ఇంటర్వూకి బయోడేటా, 2 పాస్‌పోర్టు సైజు ఫోటోలు, విద్యార్హతలు, ఎక్స్‌పీరియన్స్‌కు సంబంధించిన ఒరిజినల్, జిరాక్స్ కాపీలతో హాజరుకాగలరు.
అడ్రస్ : ఆంధ్రజ్యోతి కార్యాలయం (యూనిట్ ఆఫీస్) సర్వేనెం. : 137 & 138/3, చిన్నమాచుపల్లి, చెన్నూరు రోడ్. కడప. సెల్ : 99854 11667
e-mail id : bajaikumar.rmwgl@gmail.com

ప్రజా ఉద్యమాలే ఊపిరిగా సాగుతా...

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య



అభినందన సభలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

కడప మారుతీనగర్, అక్టోబరు 28 (ఆంధ్ర జ్యోతి): ప్రజా ఉద్యమాలే ఊపిరిగా ముందుకు సాగుతానని సీపీఐ రాష్ట్రకార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య స్పష్టం చేశారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన అనంతరం మొదటిసారి కడపకు వచ్చిన ఆయనకు సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర ఆధ్వర్యంలో మంగళవారం నగర హరిత హోటల్‌లో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ చిన్నతనం నుంచి హరి జన, గిరిజన దళిత పేద బడుగు వర్గాలు, విద్యార్థులు, కార్మిక కర్షక రైతుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశానన్నారు. భవిష్యత్తులో సైతం అదే పోరాట పటిమను అనుసరిస్తానని చెప్పారు. ముఖ్యంగా చట్టసభల్లో ప్రశ్నించే హక్కు గతంలో లెఫ్ట్ పార్టీలకు ఉండేదని, తిరిగి అలాంటి రోజుల రావాలనే తపనతో అడుగులు వేస్తామన్నారు. జిల్లా ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యలపై రాష్ట్ర కేంద్ర స్థాయిలో పోరాటానికి ఉపక్రమిస్తానని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి బడుగు బలహీన వర్గాల తో పాటు ఏఐఎస్ఎఫ్, విద్యార్థి సంఘంలో రాటుదేలి ఇవాళ సీపీఐ రాష్ట్ర నాయకత్వ బాధ్యతలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుంచే పట్టుదలతో అంచెలంచెలుగా ఈశ్వరయ్య ఎదిగారన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గోవర్ధనరెడ్డి, హరిప్రసాద్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలు కార్మిక రైతు సమస్యలపై ఈశ్వరయ్య అలుపెరగని పోరాటం చేసి రాష్ట్రస్థాయికి చేరుకోవడం హర్షణీయమన్నారు. టీడీపీ సీనియర్ నేత అలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలకు కడప జిల్లా పెట్టింది పేరని ఇప్పుడు వారి సరసన ఈశ్వరయ్య నిలవడం అభినందనీయమన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి రామ్మోహన్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రజాసమస్యలే పరమావధిగా ఎంచుకుని పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరు సాగించిన ఈశ్వరయ్య సేవలు అనితర సాధ్యమన్నారు. ఈసందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్యను పలు పార్టీల, ప్రజా సంఘాల నాయకులతో పాటు పలువురు నేతలు పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

గండికోట నుంచి నీరు విడుదల



మైలవరానికి నీరు విడుదలవుతున్న దృశ్యం

కొండాపురం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): గండికోట ప్రాజెక్టు నుంచి మైలవరం జలాశయానికి మంగళవారం 5,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఈఈ ఉమామహేశ్వర్లు తెలిపారు. ప్రాజెక్టులోకి జీఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా 2,800 క్యూసెక్కులు, చాగల్లు రిజర్వాయిర్ నుంచి పెన్నానది ద్వారా 600 క్యూసెక్కులు, వరద నీరు మరో 550 క్యూసెక్కులు చేరుతోందన్నారు. తాగునీటి అవసరాల దృష్ట్యా మరో 20 క్యూసెక్కుల నీరు వదులుతున్నామన్నారు. గండికోట ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 26.85 టీఎంసీలు కాగా ప్రస్తుతం 26.508 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు.

ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న జడ్జి బాబాఫక్రుద్దీన్

జమ్మలమడుగు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): రిమాండ్ ఖైదీలు ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎస్.బాబాఫక్రుద్దీన్ పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం జమ్మలమడుగు సబ్‌జైలును జడ్జి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలు ప్రాంగణంలో లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను, జైలులోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జైలులో ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం వివరించారు. ఆరోగ్య విషయాలను అడిగారు. లీగల్ సర్వీస్ హెల్ప్‌లైన్ కోసం అవసరమైనప్పుడు 15100కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్లు, న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

బ్యాటరీల దొంగలు అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ నరేష్‌బాబు, ఎస్ఐ రామకృష్ణ

జమ్మలమడుగు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కడప జిల్లాలోని పలు ప్రాంతాలలో బ్యాటరీల చోరీలకు పాల్పడే ముగ్గురు దొంగలను అరెస్టు చేసినట్లు సీఐ నరేష్‌బాబు, ఎస్ఐ రామకృష్ణలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించా. జమ్మలమడుగులోని వాటర్‌ట్యాంకు వీధిలో ఈ నెల 21వ తేదీ ఒక రూములోని 15 బ్యాటరీలను చోరీ చేసినట్లు బాధితుడు కొమ్ము ఓబులేసు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి బ్యాటరీల దొంగలపై నిఘా పెట్టామ న్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం జమ్మలమడుగులోని రంనాథస్వామి కల్యాణ మండపం వద్ద అనుమానాస్పదంగా కనిపించిన బత్తూరి ప్రశాంత్ (జమ్మలమడుగు, దిగువ పట్నం కాలనీ), పత్తూరు జగన్ (ఎస్.ఉప్పలపాడు గ్రామం), అక్కలి పవన్ సాయి (జమ్మలమడుగులోని నేతాజీనగర్)ని అరెస్టు చేసి విచారించగా బ్యాటరీలు చోరీ చేసినట్లు అంగీకరించారన్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ.90 వేలు విలువచేసే 15 బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే వీళ్ల ముద్దనూరు, పులివెందుల, లక్కిరెడ్డిపల్లె, చెన్నూరు, తాళ్లప్రొద్దుటూరు, తలమంచిపట్నం ప్రాంతాల్లోని టవర్ల వద్ద దాదాపు 94 బ్యాటరీలను చోరీ చేసినట్లు నేరం అంగీకరించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ, సిబ్బంది నాగేంద్ర, క్రిష్ణారెడ్డి, శివనాగిరెడ్డిలను డీఎస్పీ వెంకటేశ్వరరావు అభినందించారు.

40 ఎర్రచందనం దుంగలు పట్టివేత

● ముగ్గురు అరెస్టు, కీలక వ్యక్తి పరార్ ● ఎర్రచందనం తరలిస్తే కఠిన చర్యలు - డీఎఫ్ఓ



ఎర్రచందనం దుంగలు, నిందితులను చూపుతున్న కడప డీఎఫ్ఓ వినీత్‌కుమార్

వేంపల్లె, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): వేంపల్లె అటవీశాఖ రేంజ్ పరిధిలోని గిడ్డంగివారిపల్లె గ్రామ సమీపంలోని బోళ్లగొంది చెరువు అటవీ ప్రాంతంలో 40 ఎర్రచందనం దుంగలను అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. ప్రత్యేక ప్రణాళిక ద్వారా దుంగలతో పాటు ముగ్గురిని అరెస్టు చేశారు. కీలక వ్యక్తి పరారయ్యాడు. మంగళవారం వేంపల్లె అటవీశాఖ రేంజ్ కార్యాలయలో కడప డీఎఫ్ఓ వినీత్‌కుమార్ వివరాలు వెల్లడించారు. బోళ్లగొందిచెరువు ప్రాంతంలో ఎర్రచందనం దుంగలు నరుకుతున్నారన్న సమాచారంతో వేంపల్లె అటవీశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారన్నారు. గొరివికనుమ వద్ద దుంగలు నరికి రవాణా చేసేందుకు సిద్ధం చేస్తుండగా దాడులు చేసి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. సత్యసాయి జిల్లాలోని తలుపుల మండలానికి చెందిన పలువురు వ్యక్తులు ఈ ఎర్రచందనం చెట్ల నరికి వేతలో పాల్గొన్నారన్నారు. వేములగొందికి చెందిన పి.మల్లికొండ, కాయలపల్లెకు చెందిన వీరాంజనేయులు, చిన్నన్నవారి పల్లెకు చెందిన చెన్నకేశవులను అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. కాయలపల్లె గ్రామానికే చెందిన మనోహార్‌నాయుడు అనే వ్యక్తి పరారయ్యాడని, పట్టుబడ్డ దుంగలను స్థానిక అటవీ కార్యాలయానికి తరలించి నిందితులను తిరుపతి కోర్టులో హాజరుపర్చనున్నట్లు డీఎఫ్ఓ ప్రకటించారు. కాగా, ఎర్రచందనం నరికి అక్రమ రవాణా చేస్తే ఎంతటివారైన కఠిన చర్యలు తప్పవని డీఎఫ్ఓ హెచ్చరించారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. ఈ దాడుల్లో ఎఫ్ఆర్ఓ బాలసుబ్రమణ్యం, డీఆర్ఓ వెంకట సుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

అటవీ రక్షణ.. భవిష్యత్తును కాపాడే బాధ్యత

కడప ఎన్టీఆర్ సర్కిల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): అటవీ రక్షణ అనేది ఉద్యోగం మాత్రమే కాదు అది మన భవిష్యత్తును కాపాడే బాధ్యత అని జిల్లా అటవీ అధికారి వినీత్‌కుమార్ పేర్కొన్నారు. ఏపీ అటవీ అకాడమీ నిర్వహిస్తున్న ఫారెస్ట్ ట్రైనింగ్ సెషన్‌ను మంగళవారం నగరవనంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఫారెస్టు ఆఫీసరు తన ఫీల్డ్‌లో నిబద్ధతతో పనిచేస్తేనే ప్రకృతి సమతుల్యం ఇస్తుందన్నారు. జిల్లాలోని అటవీ రకాల గురించి, బయోడైవర్శిటీ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 12వ బ్యాచ్‌కు చెందిన ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్లు, 13వ బ్యాచ్‌కు చెందిన ఫారెస్టు బీట్ ఆఫీసర్లు, రాజమహేంద్రవరానికి చెందిన ఏసీఎఫ్‌లలతో పాటు జిల్లాలోని రేంజర్లు, డిప్యూటీ రేంజర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమంపై దృష్టి



బద్వేలు హాస్టల్‌లో భోజనాన్ని పరిశీలిస్తున్న డీబీసీడబ్ల్యూఓ

కడప ఎన్టీఆర్ సర్కిల్, అక్టో బరు 28 (ఆంధ్రజ్యోతి): వసతిగృహాల్లోని విద్యార్థుల భద్రతపై జిల్లా అధికారులు దృష్టి సారించారు. మొంథా తుఫాను నేపథ్యంలో అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. కానీ వసతి గృహాల్లోని విద్యార్థులకు వర్షాల వల్ల వారి వసతికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటు న్నారు. సాంఘిక సంక్షేమశాఖ పరిదిలో ఉన్న వసతిగృహాలకు 28 భవనాలు దెబ్బతినడంతో ఇటీవల కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.7.51 కోట్లతో మరమ్మత్తులు చేశా రు. ఈశాఖ పరిధిలోని వసతి గృహాల్లో ఎటువంటి ఇబ్బంది లేదని సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టరు సరస్వతి చెబుతున్నారు. ఇక బీసీ సంక్షేమ వసతి గృహంలో పైకప్పు కారు తుండడంతో విద్యార్థులను సమీపంలోని పాఠశాలకు తరలించినట్లు చెప్పారు. అదే విధంగా కడపలోని ఒక వసతి గృహంలో కూడా ఇదే పరిస్థితి ఉంటే వారిని మరో హాస్టలుకు తరలించినట్లు తెలిపారు. మొంథా తుపాను తీరం దాటే క్రమంలో వర్షాలు మరింత ఎక్కువయ్యే పరిస్థితి ఉన్నందున జిల్లాలోని వసతి గృహాల విద్యార్థుల సౌకర్యాలపై సంబంధితశాఖల ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి



ప్రొద్దుటూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చౌడూరు గ్రామంలో సునీత (40)అనే మహిళ విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందింది. రూరల్ పోలీసుల వివరాల మేరకు.. మంగళవారం సునీత పశువుల కొట్టంలో ఉండే ఇనుపరాడ్‌ను తాకడంతో విద్యుత్‌షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందింది. పశువుల షెడ్డులో ఫ్యాను వైర్ రేకుల కింద వుండే ఇనుప పైపుకు బిగించారు. దీంతో ఫ్యాన్‌కు కనెక్ట్ అయిన సర్వీసువైరు జాయింట్ టేప్ దెబ్బతిని ఐరన్ పైపుకు తగిలడంతో విద్యుత్‌షాక్ తగిలినట్లు పోలీసులు నిర్ధారించారు, ఆమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అరుణ్‌రెడ్డి తెలిపారు.

సర్వజన ఆసుపత్రిలో శానిటేషన్ సిబ్బంది నిరసన

● వార్డుల్లో ఇబ్బందులు పడిన రోగులు



ఆసుపత్రి ప్రాంగణంలో నిరసన తెలియజేస్తున్న పారిశుధ్య కార్మికులు

కడప సెవెన్‌రోడ్స్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మంగళవారం శానిటేషన్ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి శానిటేషన్ కాంట్రాక్ట్ కొత్తగా తీసుకున్న వారు గతంలో పనిచేస్తున్న కొంతమంది శానిటేషన్ సూపర్‌వైజర్లను, కార్మికులను విధుల్లోకి రావద్దని చెప్పినట్లు సమాచారం. ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా కేవలం నోటి మాటలుగా చెప్పి విధులకు రాకుండా నూతన శానిటేషన్ యాజమాన్యం చెప్పిందని కార్మికులు వాపోయారు. వీరికి పలు కార్మిక సంఘాలు, రాజకీయపార్టీల నాయకులు మద్దతు ప్రకటించి కార్మికులతో ఆసుపత్రి ప్రాంగణంలో నిరసన తెలియజేశారు. మొదట కేవలం శానిటేషన్ సూపర్‌వైజర్లు మాత్రమే నిరసన తెలియజేస్తారని సమాచారం ఉంది. అయితే మంగళవారం ఉదయం పారిశుధ్య కార్మికులు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే నిరసన తెలియజేయడంతో వార్డుల్లోని రోగులు ఇబ్బందులకు గురికావాల్సి వచ్చింది. క్లీనింగ్, టాయిలెట్స్ కొన్ని అత్యవసర విషయాల విషయంలో వార్డుల్లోకి పారిశుధ్య కార్మికులు రాకపోవడంతో ఏం జరుగుతుందో తెలియని గందరగోళ పరిస్థితులలో వార్డుల్లో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, ఆర్ఎంఓకు తెలిపారు. విషయం తెలుసుకున్న ఆర్ఎంఓ డాక్టర్ వెంకటేశ్వర్లు హుటాహుటిన నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. ఇలా ముందస్తు అనుమతి లేకుండా నిరసన చేస్తే రోగులు బ్బందులు పడతారని తెలియజేసి వారితో ఆందోళనను విరమింపజేశారు.

ఆర్ఎంపీ క్లినిక్‌లో స్కానింగ్ చేసినట్లు నిర్ధారణ

● నేహా స్కానింగ్ సెంటర్ సీజ్



నేహా స్కానింగ్ సెంటర్‌ను సీజ్ చేస్తున్న వైద్య అధికారులు

ప్రొద్దుటూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): వైద్య ఆరోగ్య శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీ క్లినిక్‌లకు స్కానింగ్ మిషన్ తీసుకెళ్లి అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారని నిర్ధారణ అయ్యిందని, ఆమేరకు సీఎన్ఆర్ నర్సింగ్‌హోమ్‌లోని నేహా స్కానింగ్ సెంటర్‌ను సీజ్ చేస్తున్నట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ గీత, డెమో భారతిలు తెలిపారు. గాంధీరోడ్డులోని సీఎన్ఆర్ నర్సింగ్ హోమ్‌లో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించడంపై గతంలో ఆంధ్రజ్యోతి పత్రికలో కథనం ప్రచురితమైంది. దీంతో పాటు కొందరు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా మంగళవారం విచారణ చేపట్టామని వారు వెల్లడించారు. స్కానింగ్ మిషన్‌ను కేవలం రిజిష్టర్ సెంటర్‌లో మాత్రమే నిర్వహించాలన్నారు. లింగనిర్ధారణ చేసిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కుమారి, కన్సల్టెంట్ పాలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి రీజినల్ మార్కెటింగ్ జేడీగా సుధాకర్

కలికిరి / కడప, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): కడప ఇన్‌చార్జి రీజినల్ మార్కెటింగ్ జాయింట్ డైరెక్టర్‌గా విశాఖపట్నం జేడీ సుధాకర్‌ను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం జేడీగా పనిచేస్తున్న సి.రామాంజనేయులు వక్తిగత కారణాలతో అమెరికాకు వెళ్తున్న కారణంగా ఆయనకు ఈ నెల 22 నుంచి డిసెంబరు 22 వరకూ ప్రభుత్వం సెలవు మంజూరు చేసింది. ఈ కారణంగా కడప జేడీగా పూర్తి అదనపు బాధ్యతలతో సుధాకర్‌ను నియమిస్తూ వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు.

టెంకాయల వేలం రూ.75లక్షలు

చక్రాయపేట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): గండి క్షేత్రంలో టెంకాయలు విక్రయించుకునే హక్కు కోసం మంగళవారం నిర్వహించిన వేలం పాట రూ.75,35,000 పలికింది. వేంపల్లెకు చెందిన కె.నాగరాజు పాట పాడినట్లు ఆలయ సహాయ కమిషనర్ జె.వెంకటసుబ్బయ్య తెలిపారు. 01.11.2025 నుంచి 31.10.2026 వరకు ఈ హక్కు ఉంటుందన్నారు. కార్యక్రమంలో చైర్మన్ కావలి కృష్ణతేజ, మాజీ చైర్మన్ వెంకటస్వామి, దేవస్థానం ప్రధాన అర్చకులు కేసరి, సూపరింటెండెంట్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటు బాధిత కుటుంబానికి పరిహారం

కలికిరి, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): కడప జిల్లా పెద్దముడియం మండలం సుద్దపల్లె గ్రామానికి చెందిన రైతు కుటుంబాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం రూ.4 లక్షలు మంజూరు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మే నెల 17వ తేదీన సద్దుపల్లె గ్రామానికి చెందిన రైతు ఆట్ల శ్రీనివాసరెడ్డి పిడుగుపాటుకు గురై మరణించాడు. బాధిత కుటంబానికి 15 రోజుల్లోనే పరిహారం సొమ్ము మంజూ రయ్యింది. బ్యాంకు ఖాతాకు వెంటనే పరిహారం సొమ్ము జమ చేయాల్సిందిగా జిల్లా కలెక్టరును ఆదేశిస్తూ రెవెన్యూ శాఖ (విపత్తుల నిర్వహణ) ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

అందరూ సిద్ధంగా ఉండాలి

● జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి



గండికోట ప్రాజెక్టులో నీటిమట్టాన్ని పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి, అధికారులు

కొండాపురం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): తుఫానును ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల స్పెషలాఫీసర్ రాజ్యలక్ష్మి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మొంథా తుఫానుపై మండలంలోని అధికారులతో ఆమె సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునారావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఏదైనా ఆపద వస్తే ప్రజలకు ఈ కేంద్రాలలో ఆశ్రయం కల్పించాలన్నారు. మండలంలోని లోతట్టు ప్రాంతాలైన పి.అనంతపురం గ్రామానికి ముచ్చుమర్రి ఎలిమెంటరీ స్కూల్, ఏటూరు గ్రామానికి తిమ్మాపురం ఎలిమెంటరీ స్కూల్, రేగడిపల్లె గ్రామానికి తాళ్లప్రొద్దుటూరు జడ్పీహైస్కూల్, సుగుమంచిపల్లె గ్రామానికి దత్తాపురం జడ్పీహైస్కూల్ వద్ద పునారావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఒక్కో పునరావాస కేంద్రానికి అధికారులను కేటాయించారు. అనంతరం గండికోట ప్రాజెక్టును సందర్శించి నీటిమట్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగప్రసాద్, తహసీల్దార్ గురప్ప, సీఐ రాజా, ఈఈ ఉమామహేశ్వర్లు ,కొండాపురం, తాళ్లప్రొద్దుటూరు ఎస్సైలు ప్రతాప్‌రెడ్డి, శివనాగిరెడ్డి మండలంలోని అధికారులు పాల్గొన్నారు.

అత్యాచారం కేసులో జీవిత ఖైదు



జీవిత ఖైదు పడిన ముద్దాయి జలాలుద్దీన్

ప్రొద్దుటూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో ముద్దాయికి జీవిత ఖైదుతో పాటు రూ.2500 జరిమానా విధిస్తూ ప్రొద్దుటూరు పోక్సోకోర్టు ఇన్‌చార్జ్ జడ్జి, మూడవ అదనపు కోర్టు జడ్జి ప్రవీణ్ కుమార్ మంగళవారం తీర్పునిచ్చారు. ప్రొద్దుటూరు వన్‌టౌన్ పరిధిలో 16 ఏళ్ల బాలికను మభ్యపెట్టి 2018లో షేక్ జలాలుద్దీన్ అలియాస్ జలాల్(62) అత్యాచారం చేశాడు. దీంతో ఆ బాలిక గర్భవతి అయ్యి బిడ్డను ప్రసవించింది. దీనిపై బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ నారాయణ యాదవ్ కేసు నమోదుచేశారు. అప్పటి డీఎస్పీలు కొల్లి శ్రీనివాసరావు, లోసారి సుధాకర్ విచారణ చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. స్పెషల్ అడిషనల్ పీపీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో సాక్షులను విచారించి సాక్ష్యాధారాలతో నిరూపణ చేయడంతో ముద్దాయికి జడ్జి జీవితఖైదు విధించారు.



10th,ఇంటర్,డిగ్రీ పాసయ్యే ఛాన్స్
చదువు మధ్యలో ఆపేసిన (లేదా) ఫెయిల్ అయిన వారికి 10th, ఇంటర్, డిగ్రీ పాసయ్యే ఛాన్స్ కలదు. కడప సెల్: 90105 01122.
Ajc-249750

WANTED
జిరాక్స్ ఆపరేటర్, కంప్యూటర్ ఆపరేటర్ (తెలుగు, ఇంగ్లీష్ టైపింగ్ అనుభవం కలవారు కావలెను.) Kadapa Locals Only. Cell : 62815 10785
Ajc-249746

CHANGE OF WIFE'S NAME
I, Ex-NK Shaik Sayadmiah (No. 2585708K), residing at Village : E.Thamballapalli, Post : Eguva Ramapuram, Mandal : Kalasapadu, District : Cuddapah, Andhra Pradesh, Pin-516217, do hereby declare that I have changed my wife's name from Davoodbi to Shaik Davoodbi due to variation of name in civil documents. My wife's date of birth is 01-04-1966, as per affidavit dated 27-10-2025
AJC-258541

కావలెను
ప్రొద్దుటూరు ప్లైవుడ్ షాపు నందు పవర్ టూల్స్, సేల్స్ & మెకానిక్ షాప్ సేల్స్‌మెన్,కంప్యూటర్ ఆపరేటర్, ఆఫీసు బాయ్, అవుట్‌డోర్ సేల్స్‌మెన్ కావలెను. సెల్ : 91004 63787
Ajc-249697

CHANGE OF NAME
★ I, SERVANI ZAREENA KHANAM (old name) S/o. DESHMUKH MAQBOOL BASHA R/o 7/130,3rd floor flat no. 301 brahmi ap appartements, Mochempeta, Kadapa YSR district, 516001 A.P. I changed my name to SARVANI ZAREENA KHANAM Henceforth, I will be Known as SARVANI ZAREENA KHANAM AJH-003537

దస్తావేజు పోయినది
జోగి రమణయ్య S/o జోగి వెంకటేష్, వయస్సు 34, డి.నెం. 2/9, చెన్నమరాజుపల్లె గ్రా., ప్రొద్దుటూరు (మం.) వైఎస్ఆర్ కడప, A.P. 26-03-2015 సంవత్సరం నాటి 1705/2015 మరియు 25/05/1984 సంవత్సరం నాటి 2269/1984 నెంబర్ కలిగిన ఒరిజినల్ విక్రయ దస్తావేజు ప్రొద్దుటూరు సమీపంలో పోయినది. దొరికినవారు తెచ్చివ్వగలరు. సెల్: 93910 41823
Ajc-249699

CHANGE OF NAME
★ I, SERVANI MAHAMOOD ALI KHAN (old name) S/o. SARVANI IBRAHEEM KHAN R/o 7/130,3rd floor flat no. 301 brahmi ap appartements, Mochempeta Kadapa YSR district, 516001 A.P. I changed my name to SARVANI MAHAMOOD ALI KHAN Henceforth, I will be Known as SARVANI MAHAMOOD ALI KHAN AJH-003538

CHANGE OF NAME
★ I, SHAIK SABEENA, S/o SHAIK MUBARAK, R/o 11/117-C, Mahaboob Basha Street, Rayachoti, Annamayya Dist, Andhra Pradesh - 516269,Now Iam Changed my Name to MOGAL SABEENA (NEW NAME). Hence forth, I will be Known as MOGAL SABEENA. AJH-003536

LOST
★ I, SHAIK SABEENA, S/o SHAIK MUBARAK, resident of 11/117-C, Mahaboob Basha Street, Rayachoti, Annamayya, Dist Andhra Pradesh - 516269, have lost my Indian Passport No. R4571098,issued at Vijayawada on 22/09/2017. The same is not traceable despite my best efforts. If fund, kindly contact me at 6309890781. AJH-003535

CHANGE OF NAME
I, THURAKA NAGALAKSHAMMA W/o Thuraka Naresh (Old name), R) at D.No. 7-167-1, N. Vaddipalli, Nagavaram, Chitvel, Annamayya Dist, A.P., Passport No. V4300626, have changed my name to TURAKA NAGALAKSHAMMA (New Name) W/o TURAKA NARESH for all purposes.
AJT-1766

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 246967

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

విజయదుర్గమ్మసన్నిధిలో రాహుకాల పూజలు



కడప కల్చరల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): నగర బిల్టప్ సమీప విజయదుర్గమ్మ ఆలయంలో మంగళవారం ఘనంగా రాహు కేతు పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు దుర్గమ్మ ఆలయానికి చేరుకుని నిమ్మకాయలతో కూడిన రాహుకాల దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 వరకు రాహుకాల పూజలు నిర్వహించారు. కాగా శుక్ర, మంగళవారం పౌర్ణమి రోజుల్లో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, హోమం, దీపాలంకరణ సేవ నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆ తల్లిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని ఆలయ వ్యవస్థాపకుడు మల్లికార్జునరావు, నిర్వాహకుడు దుర్గా ప్రసాద్ భక్తులకు సూచించారు.

నగరంలో పలు ప్రాంతాల పరిశీలన



పరిశీలిస్తున్న అడిషనల్ కమిషనర్ రాకేష్‌చంద్ర, టీడీపీ నేతలు

కడప ఎర్రముక్కపల్లె, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ ప్రభావంతో నగరంలోని వర్షప్రభావితప్రాంతాలను టీడీపీ నాయకులు పరిశీలించారు. కడప టీడీపీ నగర అధ్యక్షుడు మన్సూర్ అలీఖాన్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ పర్యటించారు. వర్షాలకారణంగా ఎవరికి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. అడిషనల్ కమిషనర్ రాకేష్‌చంద్రను కలిసి నగరంలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో టీడీపీనాయకులు చిట్టా శివారెడ్డి, దివాకర్, చంద్రమోహన్‌రెడ్డి, నయాబ్, జావిద్ తదితరులు పాల్గొన్నారు. కాగా నగరంలోని బుగ్గవంక పరివాహక ప్రాంతాలను టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిలానీబాష పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో 39వ డివిజన్ ఇన్‌చార్జి ఆరిఫ్, స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు అక్రమ్, జెకె ఖాదర్‌బాష, సాదిక్, అస్లం పాల్గొన్నారు.

మొంథా తుఫాన్ సహాయక చర్యల్లో విద్యుత్ సిబ్బంది



కోనసీమ ప్రాంతంలో పులివెందుల విద్యుత్ సిబ్బంది

వేంపల్లె, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ నేపథ్యంలో కాకినాడ, యానాం తదితర ప్రాంతా ల్లో విద్యుత్ మరమ్మతు పనులు చేపట్టేందుకు పులివెందుల విద్యుత్ డివిజన్ నుంచి అధికారులు, ఉద్యోగులు వెళ్లారు. వేంపల్లె, పులివెందుల సబ్ డివిజన్ పరిధిలోని అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టు లేబర్లు విద్యుత్ మరమ్మతు, పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమయ్యారు. ఏడీఈ రామాంజనేయులు, ఏఈ మారుతీప్రసాద్, బాలసంజీవులు, ఎస్ఎల్ఐ పుల్లయ్య, లైన్‌మన్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో సుమారు వందమంది విద్యుత్ సహాయక చర్యల్లో పాల్పంచుకున్నారు. కోనసీమ జిల్లా రాజోలి మండలంలో విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు తెలిపారు.

VEHICLE FOR SALE

VEHICLE NO.	VEH. DISCRIPTION	MODEL
AP04BZ-0038	TOYOTA ETIOS D 4D GD	2018
AP04TX-3402	MAHINDRA 475 DI	2016
AP39TS-9970	MARUTI DZIRE DIESEL-P	2016
AP39UL-3386	MARUTI SWIFT DIESEL-P	2015
AP39UF0772	BAJAJ RE COMPACT BS6	2022

AUCTION DATE 29.10.2025
SHRIRAM AUTO MALL INDIA LTD
GOSULA CIRCLE, OPP. DEVUNI KADAPA ARCH, RAJAMPETA BYPASS ROAD, KADAPA.
CONT. : 97047 00233, 99591 99945

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA.
I.P. No. 59/2025

Konduru Subbaramaraju S/o Chinna Subba Raju, aged about 71 years, resident of D.no. 36/23, near Anjaneyaswamy Temple, Chinnachowk, Kadapa City and District .... **Petitioner**

Vs

1) **S.L.V. Venkatesulu** S/o Father Name not known aged about 50 years, Hindu, Business, resident of Vasavi Residency Apartment, 3rd Floor, Near Machupalli Bus-Stand, D.C.Road, Kadapa City and District.
2) **N.F. Ramesh** S/o Father Name not known, aged about 45 years, Hindu, Business, resident of D.No. 5/255, lane besides State Bank of India, Sankarapuram, Kadapa City and District
3) **N. Sivaiah Achari** S/o Father Name not known, aged about 70 years, Business, of D.No. 24/367-002, behind Mother India School, Sankarapuram, Kadapa City and District
4) **A.V. Siva Reddy** S/o Father name not known, aged about 70 years, Rtd. Employee, resident of Anil Apartment, Road No.17, Omshanthi Nagar, Kadapa City and District.
5) **G. Prasad** S/o Father Name not known, aged about 45 years, Business resident of D.No. 672-8, behind 5th ward Sachivalayam, Ashok Nagar, Kadapa City and District.
6) **C. Madhu** S/o Father not known, aged about 47 years, Business, resident of Chennur Village and Mandal, Kadapa City and District. ... **Respondents**

GENERAL PUBLICATION

పై దావాలోని **Petitioner** తనను **Insolvency** తీర్మానించమని పై కోర్టులోని **I.P.** దాఖలుచేసి ఉన్నారు. సదరు **I.P.**లో **Petitioner**ను **Insolvency** గా తీర్మానించుటకు ఎవరికైన అభ్యంతరాలు ఉన్న యెడల పైకోర్టులో 13-11-2025న ఉదయం 10.30 గంటలకు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// By order of Court //
M. Sai Niranjan Babu, M. Sai Vamsi Krishna
Advocates, Kadapa.

ఎడతెగని వాన..!

మొంథా తుఫాన్ కారణంగా కొనసాగుతున్న వర్షాలు

- పలు ప్రాంతాలు జలమయం
- ఏడు పునరావాస కేంద్రాలు ఏర్పాటు



కాలువల శుభ్రం పేరుతో కడపనగరంలోని అప్సరా నుంచి చిన్నచౌక్‌కు వెళ్లే మార్గంలో మురుగు కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను ప్రధాన రహదారిపై వేశారు.ఇవి సగం రోడ్డును ఆక్రమించాయి. వీటిని రెండు రోజులుగా తొలగించకపోవడంతో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు

కడప ఎర్రముక్కపల్లె, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ కారణంగా కడప నగరంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వాన కురుస్తోంది. సోమవారం సాయంత్రం నుంచి ఒక మోస్తరు వర్షం కురుస్తూనే ఉంది. ఇప్పటికే గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న వర్షాలతో బుగ్గవంక ప్రాజెక్టు నిండుకుండగా మారింది. సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం ఉదయం వరకు కడప నగరంలో 11.0మి.మీ వర్షపాతం నమోదైంది. ఈ నేపథ్యంలో బుగ్గవంక ప్రాజెక్టు నుంచి 290క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు.

పలు ప్రాంతాలు జలమయం: కడప నగరంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధానంగా ఏఎస్ఆర్‌నగర్, రామరాజుపల్లె, హోమియోపతి కళాశాలరోడ్, తిలక్‌నగర్, చిన్నచౌక్, వైజంక్షన్‌తో పాటు మరికొన్ని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

పునరావాస కేంద్రాలు ఏర్పాటు: మొంథా తుఫాన్ కారణంగా కడప నగరంలో ఏడు చోట్ల పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేశారు. అల్లూరి సీతారామరాజు నగర్, రామరాజుపల్లె వాసులకు మరియాపురం సెయింట్‌జోసెఫ్ పాఠశాలలో పునరావాసం కల్పించారు. అలాగే మృత్యుంజయ కుంట వాసులకు చిన్నచౌక్, జయనగర్ కాలనీ, జడ్పీ హైస్కూల్, రవీంద్రనగర్ వాసులకు రాజ్ ఫంక్షన్‌హాల్, తిలక్‌నగర్ వారికి చలమారెడ్డిపల్లె, ఎంపీపీ పాఠశాల ఆర్కేనగర్ వాసులకు ఎంపీపీ పాఠశాల, నాగరాజుపేట వాసులకు మున్సిపల్ హైస్కూల్, బాలాజీనగర్ వాసులకు చెమ్ముమియ్యాపేట గంగాభవాని జడ్పీ హైస్కూల్లో పునరావాసం కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు.ఈ పునరావాస కేంద్రాలలో దాదాపు 450మందికి పైగా బాధితులు ఉండేందుకు వీలుగా అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేశారు.

జనసంచారం లేక బంద్‌ను తలపించిన రోడ్లు

పులివెందుల రూరల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ నేపథ్యంతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. సోమవారం రాత్రి నుంచి మొదలైన తుఫాన్ ప్రభావం పులివెందులలో మోస్తరుగా వర్షం కురుస్తూనే ఉంది. మంగళవారం కూడా ఏకధాటిగా వర్షం కురుస్తూనే ఉంది. దీనితో ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రోడ్లన్ని నిర్మానుష్యంగా కనిపించాయి.

ఎన్‌టీఏ ఆధ్వర్యంలో ఆహారం ప్యాకెట్లు పంపిణీ

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ ప్రభావంతో కడప నగరంలో నిరాశ్రయులైన వారికి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టీఏ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆహార పొట్లాల పంపిణీ చేశారు. మంగళవారం కడప నగరం మహవీర్ సర్కిల్ వద్ద దాదాపు వంద మందికి ఆహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామక్రిష్ణమరాజు నేతలు లక్ష్మీనారాయణ, ఓబులేసు, గురురాజా, ఆదిల్‌బాష,విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది ఉపేంద్ర యాదవ్ పాల్గొన్నారు.







కడప.. వర్షంలో చిరువ్యాపారులు, పులివెందుల.. జనసంచారం లేని పోలీస్‌స్టేషన్ రోడ్డు, కడప...ఆహారం ప్యాకెట్లు అందజేస్తున్న ఎన్‌టీఏ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణమరాజు

కార్మిక చట్టాలను అమలు చేయాలి



సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కడపసెవెన్ రోడ్స్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): కడప రిమ్స్‌లో కాంట్రాక్టర్ మారినప్పుడల్లా కార్మికులను చదువులపేరుతో, వయసు పేరుతో వేధించడం తగదని, కార్మిక చట్ట ప్రకారం వేతనాలు ఇవ్వాలనికార్మిక చట్టాలు అమలు చేయలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి కోరారు. మంగళవారం రిమ్స్ ఐపీలో విధులను బహిష్కరించి కార్మికులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రిమ్స్ శానిటేషన్ నూతన కాంట్రాక్టర్, కార్మిక చట్టాలను అమలు చేయకుండా తన సొంత చట్టాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న కార్మికులను ఉన్నఫలంగా తొలగించే అధికారం కాంట్రాక్టర్‌కు లేదని, కసువులు ఊడ్చే వారిని చదువుల పేరుతో వేధించడం తగదని, డ్యూటీల విషయంలో పాతపద్ధతినే అనుసరించాలని, కార్మిక చట్ట ప్రకారంగా వారాంతర సెలవులు, వేతనాలను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు ప్రసాద్, విజయ్‌కుమార్, కార్మికులు పాల్గొన్నారు.

కార్మికులను తొలగిస్తే ఉద్యమిస్తాం: రిమ్స్‌లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులను, సూపర్‌వైజర్లను విధుల నుంచి తొలగిస్తే ఉద్యమించక తప్పదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మనోహర్ హెచ్చరించారు. మంగళవారం జీజీహెచ్ రిమ్స్ సూపరింటెండెంట్‌కు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, ఆప్కాస్ రాష్ట్ర కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ఆప్కాస్ జిల్లా అధ్యక్షుడు పవన్, రిమ్స్ నాయకులు ఏసన్న, రాజమ్మ, పెంచలమ్మ, విజయ తదితరులు వినతిపత్రం అందించారు.

రోడ్లు,డ్రైనేజీలు కల్పించండి

పులివెందుల రూరల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): కొన్నేళ్లుగా రోడ్లు, డ్రైనేజీ సదుపాయాలు లేవు ఇబ్బందులు పడుతున్నాం ఇప్పటికైన కనికరించండి అని పులివెందుల మండల బీజేపీ అధ్యక్షుడు వై.నవీన్ కోరారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ రాముడుకు ప్రశాంతినగర్‌లోని పలు ప్రాంతాల ప్రజలతో కలిసి ఆయన వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులను పూర్తిచేయాలి

వేంపల్లె, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): వేంపల్లెలో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి పనులకు తగిన నిధులు కేటాయించాలని వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి సౌరభ్‌గౌర్‌ను ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి కోరారు. మంగళవారం ఆయన విజయవాడలోని ఆయన కార్యాలయంలో సౌరభ్‌గౌర్‌ను ఎమ్మెల్సీ కలిసి వినతిపత్రం సమర్పించారు.

మహిళలు చైతన్యవంతులు కావాలి



మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

వేంపల్లె, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): సమాజంలో మహిళల పట్ల వివక్ష తొలగిపోయేందుకు మహిళలు చైతన్యవంతులు కావాలని గ్రామ ప్రజలకు ట్రిపుల్‌ఐటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ వలంటీర్లు తెలిపారు. ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ 2,6,7,13,15 ఆధ్వర్యంలో ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లె, కొండవాండ్లపల్లె, కుమార్లకాల్వ గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ట్రిపుల్‌ఐటీ అధికారులు కోనప్ప, గోవర్దన్, సుబ్బరాయుడు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

ఇంటిస్థలాలు క్రమబద్ధీకరించుకోండి

చెన్నూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): కడప అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ ఆధ్వర్యంలో ఇంటి స్థలాలు క్రమబద్ధీకరించుకోవాలని కడప మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంటు ప్లానింగ్ ఆఫీసరు క్రిష్ణసింగ్ అన్నారు. మండలంలోని చెన్నూరు, ముండ్లపల్లె గ్రామ పంచాయతీలో వేసిన లే అవుట్లను మంగళవారం పరిశీలించారు. క్రమబద్ధీకరించుకోవడానికి మూడునెలల పాటు వెసులుబాటు ఇచ్చిందన్నారు.

'ఉపాధ్యాయులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు'

పులివెందుల, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): టెట్ విషయంలో ఉపాధ్యాయులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఉపాధ్యాయ సమస్యలపై నారాలోకేశ్‌ను ఎమ్మెల్సీలు రామగోపాల్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ అమరావతిలోని సచివాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ వినతిపత్రంలో ఉపాధ్యాయులు టెట్ అర్హత విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఉపాధ్యాయుల టెట్ ఆందోళనకు ముగింపు ఇవ్వడం కోసం సుప్రీం కోర్టులో రివ్యూ పిటీషన్ దాఖలు చేయాలని నిర్ణయించామన్నారు. ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామని నారాలోకేశ్ హామీ ఇచ్చారని ఎమ్మెల్సీ తెలిపారు.

భోజన ప్యాకెట్లు పంపిణీ

కమలాపురం రూరల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని మన ఊరు సేవా సమితి, మదర్‌థెరిస్సా సేవా సమితి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మొంథా తుఫాను కారణంగా యాచకులు, పేదవారికి భోజన ప్యాకెట్లను అధ్యక్షుడు శీలం శ్రీనివాసులు, జూటూరు విజయ్‌కుమార్ ఆర్థిక సాయంతో భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు శాంతయ్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసే పార్టీలోకి చేరికలు



పార్టీలో చేరిన వారితో బీటెక్ రవి

లింగాల, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తు అభివృద్ధి చేస్తున్న చంద్రబాబు పాలన చూసి వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు ఉంటున్నాయని టీడీపీ పులివెందుల నియోజకవర్గం ఇన్‌చార్జి బీటెక్ రవి అన్నారు. మండలంలోని అంకెవానిపల్లె గ్రామంలో మంగళవారం 40కుటుంబాలు టీడీపీ మండల నాయకులుసంజీవరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టీడీపీలోకి బీటెక్ రవిసమక్షంలో చేరాయి. ఈ సందర్భంగా పార్టీలోకి నూతనంగా చేరిన రాజా, రాములయ్య,బయన్న తదితరులు బీటెక్ రవికి ఘనస్వాగతం పలికారు. ఎర్రదొడ్డి గంగమ్మకు బీటెక్ రవి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అందరికీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. హెచ్ఎల్సీ చైర్మన్ జోగిరెడ్డి, పేర్ల పార్థసారథిరెడ్డి, పులివెందుల వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ అమర్‌నాథ్, లింగాల సొసైటీ అధ్యక్షుడు నవీన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలి

వేంపల్లె, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి):రైతులు ప్రకృతి వ్యవసాయంవైపు దృష్టిసారించాలని ఏవో శివశంకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని నందిపల్లె గ్రామంలో ప్రకృతి వ్యవసాయ కషాయాల ఉత్పత్తి కేంద్రంను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానం



కడప క్రైం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): రక్తదానం ప్రాణదానంతో సమానమని ఏఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య అన్నారు. నగరంలోని ఉమేష్‌చంద్ర స్మారక కళ్యాణ మండపంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఏఆర్ అదనపు ఎస్పీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎఆర్‌డీఎస్పీ నాగేశ్వర్‌రావు, ఆర్‌ఐలు శివరాముడు, టైటస్, శ్రీశైలరెడ్డి,ఆర్ఎస్ఐ వెంకటేశ్వర్లు, రెడ్‌క్రాస్ టెక్నీషియన్ స్వరూపరాణి,పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పుశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు వెంటనే ట్రెజరీ ఐడీలు కేటాయించాలి

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీ -2025 ద్వారా జిల్లాలో ఎంపికైన ఉపాధ్యాయులకు ఇంకా ట్రెజరీ ఐడీలు కేటాయించలేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ బాష, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా ఉపఖజానాధికారి ఎంఎస్ వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జి.శివారెడ్డి, జిల్లా నాయకులు మహమ్మద్ గౌస్, కులాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





చెన్నూరు... కొండపేట చెరువును పరిశీలిస్తున్న అధికారులు, పులివెందుల... యర్రబల్లె చెరువును పరిశీలిస్తున్న మండల స్పెషలాఫీసర్ రమాదేవి

చెన్నూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): తుపాను ప్రభావంతో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేకాధికారి పరిమళజ్యోతి అన్నారు. మండలంలోని కొండపేట చెరువు, శివాలపల్లె జింకలవంకతో పాటు ఇతర వంకలను సీఐ క్రిష్ణారెడ్డి, తహసీల్దారు సరస్వతితో కలిసి పరిశీలించారు. అలాగే ఆయా ప్రాంతాల ప్రజలు, రైతులతో మాట్లాడారు. పాతమిద్దెలు ఏవైనా దెబ్బతిని ఉంటే అందులో ఉండకుండా మరో సురక్షితమైన ఇళ్లల్లోకి వెళ్లాలని సూచించారు. 29తేదీన కూడా ఈ ప్రభావం ఉంటు ందని రైతులు అవసరమైతే తప్ప వ్యవసాయ పొలా ల్లోకి వెళ్లవద్దని సూచించారు. అలాగే డయల్ 100కు ఫోను చేసి సమస్య తెలుపుకోవాలని సీఐ కోరారు.

వల్లూరు..: మొంథా తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల పరిధిలో ఎస్ఐ పెద్ద ఓబన్న, తహసీల్దారు శ్రీవాణి ఆధ్వర్యంలో గ్రామాల్లో పర్యటించారు. ముఖ్యంగా చెరువులు, వాగులు వద్దకు వెళ్లకూడదని ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. అంబవరం చెరువ,ఆదినిమ్మాయపల్లెడ్యాంను పరిశీలించారు. అక్కడ ఇద్దరు కానిస్టేబుళ్లను పెట్టి తమకు సమాచారం చేరవేయాలని సూచించారు. అలాగే వల్లూరు, సి.కొత్తపల్లె గ్రామాల్లో పాతమిద్దెలు పడిపోయిన విషయం తెలియగానే కార్యదర్శి సుబ్బరాయుడు సిబ్బందితో కలిసి పరిశీలించారు. కాగా సి.కొత్తపల్లెలో రామలక్షుమ్మ అనే బాధితురాలి ఇల్లు పడిపోయిందని తెలియగానే తహసీల్దార్ శ్రీవాణి, పీఏసీఎస్ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి పరిశీలించారు.

సీకేదిన్నె..:కమిషనర్ మనోజ్‌కుమార్‌రెడ్డి ఊటుకూరు, తదితర చెరువులను పరిశీలించి లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేసి కాలువలను శుభ్రం చేసి నీరు ఇళ్లలోకి రాకుండా చూడాలని ఆదేశించారు. మరోవైపు చింతకొమ్మదిన్నె తహసీల్దారు చింతకొమ్మదిన్నె, తాడిగొట్ల, కొప్పర్తి తదితర చెరువులను పరిశీలించి అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అధికారుల నుంచి సమాచారం సేకరిస్తున్నారు.

పెండ్లిమర్రి..: మొంథా తుఫానుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ చల్లనిదొర తెలిపారు.మండల పరిధిలోని సమైక్యనగర్‌లో మంగళవారం సద్దలవంకను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడుతూ పాత ఇళ్లలో ఉన్నవారు పునరావాస కేంద్రాలకు రావాలన్నారు.ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు,

కమలాపురం రూరల్..: ఇటీవల కాలంలో మైలవరం దక్షిణ కాల్వ గండిపడిన విషయం తెలుసుకున్న ఆర్డీవో జాన్‌ఎర్విన్ మంగళవారం తహసీల్దారు శివరామిరెడ్డితో కలిసి పరిశీలించారు. తహసీల్దారు కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని సిబ్బంది ఎప్పటికీ అందుబాటులో ఉంటారన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినట్లు తెలిస్తే వెంటనే తహసీల్దారు కార్యాలయ సిబ్బందికి ఫోను ద్వారా తెలపవచ్చన్నారు.

పులివెందుల..: మండల పరిధిలోని యర్రబల్లె చెరువును అధికారులు పరిశీలించారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో కొండల నుంచే కాకుండా ఎగువ ప్రాంతంలోని వాగు నుంచి యర్రబల్లె చెరువులో నీరు వచ్చిచేరుతోంది. ఏమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు మండల స్పెషలాఫీసర్, ఐసీడీఎస్ పీడీ రమాదేవి, ఎంపీడీఓ కృష్ణమూర్తి పరిశీలించారు.



ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు, పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
కడప - C.O.: 99854 04960
పులివెందుల - S.R.: 95812 61647
D.C.M.: 99854 11184






జమ్మలమడుగు: నేలకొరిగిన వరిపంట, దువ్వూరు: రాజోలి వద్ద కుందూలో పెరిగిన నీటిమట్టం, ప్రొద్దుటూరు: తుఫాన్ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, అధికారులు, రాజుపాలెం: పూత దశలో నీటిపాలైన పత్తి

మొంథా.. ప్రజల చింత

- తుఫాన్ దెబ్బకు తల్లడిల్లిన జనం
- వేల ఎకరాల్లో నష్టపోయిన పంట
- ప్రజలను అప్రమత్తం చేస్తున్న అధికారులు
- పునరావాస కేంద్రాల ఏర్పాటు

ప్రొద్దుటూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): గత రెండు రోజులుగా కురుస్తున్న తుఫాన్ ధాటికి ప్రొద్దుటూరులో వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. రోడ్లపై నీళ్లు నిలబడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో మంగళవారం ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తుఫాన్‌ను లెక్క చేయక మున్సిపల్ రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ అధికారులను వెంటబెట్టుకొని సహాయక చర్య లను పర్యవేక్షించారు. ముఖ్యంగా మైదుకూరు రోడ్డులో వర్షపు నీళ్లు రోడ్లపై ప్రవహిస్తుండడంతో వాటిని కాలువకు మళ్లించే చర్యలను చేపట్టారు. కొత్తపల్లె ఛానల్ ఆక్రమణతో వర్షపు నీళ్లు దిగువకు పారక పట్టణంలో కాలువలు పొంగి వీధుల్లో రోడ్లపై ప్రవహిస్తున్నాయి. దీంతో ఎమ్మెల్యే కొత్తపల్లె ఛానల్‌పై ఆక్రమణలు తొలగించే పనులు చేపట్టమని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డు వెంబడి వచ్చే కొత్తపల్లె చానల్లో వర్షపు నీటిని నిలబడకుండా కచ్చాకాలువలు తవ్వించి నీటిని బయటికి పంపే ఏర్పాట్లు చేశారు. మైదుకూరు రోడ్డు వెంబడి ఎక్స్‌వేటర్లతో కచ్చా కాలువలు తీసినీళ్లు కిందికి వెళ్లే మార్గం సుగమం చేశారు. ఈ పనులను ఆర్డీవో సాయిశ్రీ తహసీల్దారు, గంగయ్య, స్పెషల్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, కమిషనర్ రవిచంద్రారెడ్డి, మున్సిపల్ ఈఈ శ్రీనివాసులు, అసిస్టెంట్ కమిషనర్ కొండయ్య, ఆర్ అండ్‌బీ ఈఈ రామాంజనేయులు, డీఈ లక్ష్మీనరసింహులు, శానిటరీ సూపర్‌వైజర్ నూర్ బాషా, కొత్తపల్లె సర్పంచ్ శివచంద్రారెడ్డి, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు మహేశ్వరరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, బాబులు పర్యవేక్షించారు.

నిరంతర నిఘా

గండికోట నుంచి వరదజలాలు మైలవరం రిజర్వాయర్‌కు, అక్కడి నుంచి పెన్నానదికి నీటిని వదులుతుండటంతో పెన్నా పరివాహక ప్రాంతంలో ప్రజలను అప్రమత్తం చేసేలా ఆర్డీవో సాయిశ్రీ, తహసీల్దారు గంగయ్య, స్పెషల్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్యలు మంగళవారం రామేశ్వరం - ఆర్టీపీపీ మార్గంలో పెన్నానది వద్ద సిబ్బందికి సూచనలు ఇచ్చారు. తాత్కాలిక కల్వర్టు నదిలో నీటి ఉధృతికి కొట్టుకు పోవడంతో అక్కడ నది దాటకుండా పోలీసులతో రక్షణ చర్యలు చేపట్టారు. ఎస్‌ఐ రాజు సహకారంతో ప్రజలను అలర్ట్ చేశారు.

జమ్మలమడుగు: మొంథా తుఫాను ప్రభావంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జిల్లా అధికార యంత్రాంగం, ప్రభుత్వం తుఫాను వర్షానికి ప్రజలు ఎక్కడా ఇబ్బందులు కలుగకుండా జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, ఆర్డీవో సాయిశ్రీ అన్ని ప్రాంతాల్లో ప్రజలకు సౌకర్యంగా పాఠశాలలో ఏర్పాట్లు చేశారు. ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. అలాగే జమ్మలమడుగు పట్టణం, గ్రామాల్లో రోడ్లు చిత్తడిగా మారాయి.

మొంథా తుఫాన్ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఎప్పుడు ఏ ముంపు ముంచుకొస్తుందోనని చింతిస్తున్నారు. ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేలు, మైదుకూరు నియోజకవర్గాల్లో భారీ వర్షాలు కురిశాయి. వర్షం దెబ్బకు వేల ఎకరాల్లో పంట దెబ్బతింది. కాగా లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేసి పునరావాస కేంద్రాలకు తరలించారు. ఖాజీపేట మండలంలో మూడు ఇళ్లు స్వల్పంగా దెబ్బతినగా, ఓ ఇంటి గోడ కూలింది. అధికారులు ఆ ఇళ్లను పరిశీలించారు.

తుఫాను ప్రాంతాలకు తరలిన సిబ్బంది

జమ్మలమడుగు పోలీసు సబ్ డివిజన్ పరిధి జమ్మలమడుగు అర్బన్ పోలీసుస్టేషన్‌లో మంగళవారం పోలీసు అధికారులు తుఫాను బాధిత ప్రాంతాలకు రక్షణ కోసం పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు, అర్బన్ సీఐ నరేష్‌బాబు సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రత్యేక వాహనం ఏర్పాటు చేశారు.

రాజుపాలెం: మండలంలో మంగళవారం సాయంత్రానికి 36.8 మిమీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. కుందూ ప్రాంతం వెంబడి ఉన్న లోతట్టు ప్రాంతాలైన వెలవలి, తొండలదిన్నె, టంగుటూరు కొట్టాల గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేసి పునరావాసాలకు తరలించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. ఈ పర్యవేక్షణలో స్పెషలాఫీసరు శ్రీనివాసులు, తహసీల్దారు మనోహర్‌రెడ్డి, ఎంపీడీవో రామనాథరెడ్డి, ఎస్‌ఐ కత్తి వెంకటరమణ ఈ గ్రామాల్లోనే రాత్రిల్లు బస చేసి ప్రజలను అప్రమత్తం చేసేందుకు పాటుపడుతున్నారు. గతవారంలో సాగైన నూగు, మినుము పంటలు పూర్తిగా నీట మునిగాయి. ఖరీఫ్‌లో సాగైన మినుము, పత్తి పంటలు పూత దశలో ఉండడంతో ఎడతెరిపి లేని వర్షానికి పూత అంతా రాలుతుందని రైతులు ఆందోళన పడుతన్నారు.

బి.కోడూరు: మండలంలో గత మూడురోజులు నుంచి కురుస్తున్న భారీ వర్షానికి లోయర్ సగిలేరు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో 1500 క్యూసెక్కుల నీటిని దిగువ సగిలేటికి విడుదల చేశారు. అలాగే బద్వేలు పెద్దచెరువుకు 250 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు ఇరిగేషన్ డీఈ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు.

పోరుమామిళ్ల: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి కుంటలు వాగుల ద్వారా నీరు చేరడంతో పోరుమామిళ్ల చెరువు నిండుకుండలా మారింది. దారి దాపు అలుగు దగ్గరకు మంగళవారం నీరు చేరాయి. ఇదే వర్షం కంటిన్యూ అయితే అలుగు పారే అవకాశం ఉంది. ఆర్డీవో చంద్రమోహన్, స్పెషలాఫీసరు ఆదిశేషారెడ్డి, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ ఉపేంద్రారెడ్డి, ఇరిగేషన్ అధికారులు పోరుమామిళ్ల చెరువు తూములను పరిశీలించారు. అలాగే ఆర్డీసీ బస్టాండులోని పంట కాల్వలను పరిశీలించారు. మండలంలోని కొత్తకుంట చెరువుకు 75 శాతం నీరు చేరింది. రాత్రికి చెరువు నిండే అవకాశం ఉందని ఆ ప్రాంతవాసులు చెబుతున్నారు. మండలంలోని ఎల్లవపల్లె వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.

నేలవాలిన చెట్టు

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పోరుమామిళ్ల రంపాడు రోడ్డులో వేపచెట్టు విరిగి పడడంతో ఆ ప్రాంతంలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. విద్యుత్‌శాఖ అధికారులు ఆ కంపచెట్లను తొలగించి విద్యుత్‌ను పునరుద్ధరించే చర్యలు చేపట్టారు.

గోపవరం: మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మడకలవారిపల్లె, శ్రీనివాసపురం, సంద్రపల్లె తదితర గ్రామాల్లో సుమారు 50 ఎకరాలు వరి పంట, 20 ఎకరాల్లో మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నేలకొరిగిన పంటను మంగళవారం వ్యవసాయాధికారులు ఏఈవో వెంకటసుబ్బయ్య, అగ్రికల్చర్ అధికారి విజయ్ సందర్శించి పరిశీలించి నష్టం అంచనా వేసి పై అధికారులకు నివేదిక పంపించినట్లు తెలిపారు.

దువ్వూరు: మండలంలో గురువారం ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా వర్షం పడుతోంది. ఈ నేపథ్యంలో మండల అధికారులు అప్రమత్తమై తుఫాను ప్రభావితం చేసే ప్రాంతాల్లో పర్యటించారు. రాజోలి ఆనకట్ట వద్ద మధ్యాహ్నం వరకు సాఫీగా సాగిన కుందూ నీటిమట్టం అంచెలంచెలుగా పెరుగుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులు కేసీ కాలువలో ప్రవహిస్తున్న నీటి మట్టాన్ని 850 క్యూసెక్కుల నుంచి 240 క్యూసెక్కులకు తగ్గించారు. 20 రోజుల కిందట సాగు చేసిన చిన్న బళ్లారి, మినుము, జొన్న పంట వేసిన పొలాల్లో వాననీరు నిలిచింది. మండలంలోని పలు గ్రామాల్లో సంబంధిత రైతులు తుఫాను ఎఫెక్ట్‌తో డీలాపడ్డారు. తహసీల్దారు సంజీవరెడ్డి కుందూ పరివాహక గ్రామాలైన జిల్లేళ, కానగూడూరు, నేలటూరులో వారి సిబ్బందితో పరిస్థితులను ఎప్పటికప్పుడు వాకబు చేశారు.

ఖాజీపేట: వర్షం ప్రభావం వలన మండల పరిధిలో మూడు గృహాలు స్వల్పంగా దెబ్బతిన్నాయని తహసీల్దారు ఏవీ రమణమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమాయపల్లెలో వెంకటరమణ, రామకృష్ణారెడ్డి, అప్పనపల్లెలో సుబ్బరాయుడు గృహాలు దెబ్బతిన్నాయని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని, ఎక్కడైనా కొట్టాలు ఉంటే వాటిలో నివాసం ఉండరాదన్నారు. లోతట్టు ప్రాంతమైన కొమ్మలూరు, త్రిపురవరంలో మూడు మిద్దెలు కారుతున్నట్లు గుర్తించి వారిని ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మైదుకూరు: మండల పరిధిలోని నంద్యాలంపేట పంచాయతీ మూడమాళ్ల గ్రామంలో కోరిగం ఓబుళమ్మకు చెందిన ఇంటిగోడ కూలిపోయింది. భర్త మరణించడంతో కూలి పనులకు పోయి ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్న ఓబుళమ్మ తన పిల్లలతో వర్షానికి, చలిగాలులకు బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. అధికారులు స్పందించి సహాయం అందిస్తారని ఎదురు చూస్తున్నారు.

ఎర్రగుంట్ల: తుఫాన్ పట్ల అధికారులు భారీగా ముందస్తు చర్యలు తీసుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలతో పాటు, మున్సిపాలిటిలో కూడా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఇంటింటికి వెళ్లి పరిశీలించి జాగ్రత్తలు తీసుకున్నారు. సోమవారం రాత్రి నుంచి మంగళవారం సాయంత్రం వరకు 16.8 ఎంఎంల వర్షపాతం నమోదైంది. మండల ప్రత్యేకాధికారి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీడీవో వెంకటరమణయ్య, తహసీల్దార్ శోభన్‌బాబు, ఇతర అధికారుల టీంలు నిరంతరం అప్రమత్తంగా ఉన్నాయి. ఆర్టీపీపీ-ప్రొద్దుటూరుకు రాకపోకలను నిలిపివేశారు. కాగా ఎర్రగుంట్ల మున్సిపాలిటిలో 20 వార్డులో ఎలాంటి ఇబ్బందులేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ శేషఫణి తెలిపారు.



ఖాజీపేట: వర్షానికి కూలిన ఇంటి గోడ



గోపవరం: పంటనష్టాన్ని పరిశీలిస్తున్న అధికారులు



పోరుమామిళ్ల: నీట మునిగిన వరి పైరు



రంపాడు రోడ్డులో నేలకొరిగిన వేపచెట్టు



ఎర్రగుంట్లలో మెడికల్ క్యాంపును పరిశీలిస్తున్న తహసీల్దార్

ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎంపిక



వి.సత్యనారాయణ, టి.ప్రదీప్, జి.పీర్‌బాషా

కాశినాయన, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మండల ఎస్టీయూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఎస్టీయూ రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. పోరుమామిళ్లలో నిర్వహించిన రీజినల్ సర్వసభ్య సమావేశంలో ఎస్టీయూ మండల అధ్యక్షుడిగా వి.వి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా టి.ప్రదీప్, ఆర్థిక కార్యదర్శిగా జి.పీర్ బాషలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారన్నారు. వీరితో పాటు మరికొంతమంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నామన్నారు. కాగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

ఈశ్వరయ్యకు ఘనంగా సన్మానం



ఈశ్వరయ్యను సన్మానిస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు

కొండాపురం, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సీపీఐ కార్యదర్శిగా ఎన్నికై కడపకు వచ్చిన గుజ్జుల ఈశ్వరయ్యను మండల సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి సన్మానించిన వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు మనోహర్‌బాబు, వెంకటరమణ, సుబ్బారావు, జయతు, వెంకటేశు, ప్రసాద్, రామాంజనేయులు, ఖాదర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అధైర్య పడొద్దు : మాజీ ఎమ్మెల్యే



బాధితులకు దుప్పట్లు అందజేస్తున్న విజయమ్మ

కాశినాయన, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): తుఫానును దృష్టిలో పెట్టుకొని ప్రజలు అధైర్య పడకుండా అప్రమత్తంగా ఉండాలని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. మండలంలో సోమ, మంగళవారం కలిపి 68 మి.మీ వర్షపాతం నమోదైంది. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పలు గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. జనజీవనం స్తంభించిపోయింది. వర్షం దాటికి ఇటకులపాడు గ్రామంలో కావలి సుబ్బమ్మ మట్టిమిద్దె కూలింది. సావిశెట్టిపల్లె ఎస్సీ కాలనీలో దాదాపు 41 నివాసగృహాలు ఉరుస్తున్నాయి. సమాచారం అందిన వెంటనే అధికారులు 60 మంది బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించగా, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆయా గ్రామాల్లో పర్యటించి బాధితులకు దుప్పట్లు, భోజనాలు, వాటర్ బాటిళ్లు, బిస్కెట్లు అందజేశారు. ప్రభుత్వం అండగా ఉంటుందని, సావిశెట్టిపల్లెలో ఇళ్లు దెబ్బతిన్న 41 ఎస్సీ కుటుంబాలకు ఇంటిస్థలాలు చూపించి పక్కా గృహాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను కోరారు. అనంతరం తుఫాన్ సన్నద్ధతపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు వెంకటసుబ్బయ్య, ఎస్‌ఐ యోగేంద్ర, కాశినాయన మండల సొసైటీ చైర్మన్ బంగారు గుర్విరెడ్డి, బద్వేల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బి.రవీంద్రారెడ్డి, నర్సాపురం సొసైటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, టీడీపీ నాయకులు ఎం.విజయ్‌కుమార్‌రెడ్డి, పి.రవీంద్రారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, రోహిత్ రెడ్డి, ఇతర నాయకులు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కంట్రోల్‌రూము ఏర్పాటు

ప్రొద్దుటూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనే ప్రజలు మున్సిపాలిటీలోని కంట్రోల్‌రూము 7569288857కు ఫోన్ చేస్తే తక్షణ సాయం అందిస్తామని కమిషనర్ రవిచంద్రారెడ్డి తెలిపారు. 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో వుంటుందని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జలాశయాన్ని పరిశీలించిన అధికారులు



మైలవరం జలాశయాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

మైలవరం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాను ప్రభావంతో వర్షం అధికంగా కురుస్తున్న కారణంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ (ఎన్‌ఐఎస్)కు చెందిన జలాశయ సేఫ్టీ అధికారులు, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ రిజర్వాయర్ భద్రత, నీటి ప్రవాహాన్ని మంగళవారం పరిశీలించారు. జలాశయానికి సంబంధించిన అన్ని విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మైలవరం జలాశయం నుంచి పెన్నానదికి 5 వేల క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేశారు. ఈ జలాశయాన్ని జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, జమ్మలమడుగు రూరల్ సీఐ భాస్కర్‌రెడ్డి, తహసీల్దారు, మైలవరం ఎస్‌ఐ శ్యాంసుందర్‌రెడ్డిలు, జలాశయ అధికారులు పెన్నా పరివాహక ప్రాంత గ్రామాలైన దొమ్మరనంద్యాల, వేపరాల గ్రామ సమీపంలోని పెన్నానది నీటి ప్రవాహాన్ని పరిశీలించి అక్కడి సిబ్బందిని అలర్ట్ చేశారు.

తుఫాను సమయంలో జాగ్రత్తలు పాటించండి

జమ్మలమడుగు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రజలు తుఫాను కారణంగా కురుస్తున్న వర్షానికి జాగ్రత్తలు పాటించాలని ఆర్డీవో సాయిశ్రీ తెలిపారు. ఆమె మాట్లాడుతూ పుకార్లను నమ్మరాదని, ప్రశాంతంగా ఉండాలని, సమస్య వచ్చినప్పుడు అధికారులు సూచించిన వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఇంటిలో ఉన్న వస్తువులు జాగ్రత్తలు తీసుకోవాలని తదితర అంశాలపై సూచనలు చేశారు. జమ్మలమడుగు డివిజన్ పరిధిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశామన్నారు. అందులో జమ్మలమడుగు కంట్రోల్ రూములకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేశామని తెలిపారు. పెద్దముడియం, మైలవరం, ముద్దనూరు, కొండాపురం, ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరు, రాజుపాళెం, చాపాడు, దువ్వూరు ప్రాంతాలకు అధికారులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో ఇక్బాల్‌బాష, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీకాలనీ వాసులకు సహాయక చర్యలు

అట్లూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వరికుంట ఎస్సీవాసులు గుడిసెల్లో నివశిస్తూ తుఫాన్ కారణంగా ఇబ్బందులు పడుతుండడంతో భోజన సదుపాయాలు, సహాయక చర్యలు చేపట్టామని తహసీల్దారు సుబ్బలక్షుమ్మ, ఎంపీడీవో వెంగమునిరెడ్డిలు తెలిపారు. తుఫాను కారణంగా మండలంలోని 7 సచివాలయ పరిధిలో సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది గ్రామాల్లో తిరిగి గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. మండలంలో 12 చెరువులు నిండుకుండల్లా నిండి అలుగులు పారుతున్నాయి. అందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు అవగాహన కల్పించారు. అట్లూరు ఎస్‌ఐ రామక్రిష్ణ గ్రామాల్లో తిరుగుతూ నీటి ప్రవాహాల వద్దకు వెళ్లవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండండి: ఎమ్మెల్యే



మైదుకూరురూరల్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తుఫాన్ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నియోజకవర్గ వ్యాప్తంగా ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నందున అన్ని శాఖలకు చెందిన అధికారులను అప్రమత్తం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా వర్షాలకు పిల్లలు, వృద్ధులు ఇంటి నుంచి బయటకు రావద్దని, మట్టి మిద్దెల్లో నివసిస్తున్న ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎవరైనా ఇబ్బందుల్లో వుంటే తన నెంబరు 9849041183కు మెసేజ్ ద్వారా తెలియజేయాలని కోరారు. తుఫాన్ తగ్గే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

కలసపాడు: మండల పరిధిలోని దిగువ తంబళ్లపల్లె సమీపంలో ఉన్న ఎగువ సగిలేరు ప్రాజెక్టును మంగళవారం సాయంత్రం బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్ పరిశీలించారు. ఎగువన ప్రకాశం జిల్లాలోని నల్లమల్ల అడవుల్లో కురుస్తున్న వర్షాలతో సగిలేరుకు భారీగా వర్షపునీరు వచ్చి చేరుతోంది. రెవెన్యూ, నీటిపారుదలశాఖ అధికారులతో కలిసి పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తపై వివరించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట స్పెషలాఫీసర్ డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి, ఇరిగేషన్ ఈఈ మల్లికార్జున, తహసీల్దార్ మధురవాణి, ఏఈ కొండారెడ్డి, డీఈఈ శ్రీకాంత్, డీటీ మోహన్‌రాజు, సృజన తదితరులు పాల్గొన్నారు.

చాపాడు: తుఫాతో భారీ వర్షం కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలను హెచ్చరించారు. మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, తహసీల్దారు రమాకుమారి, ఎంపీడీవో వీరకిశోర్ మంగళవారం వెదురూరు, అల్లాడుపల్లె, సీతారామపురం గ్రామాలను పరిశీలించారు. వెదురూరు గ్రామాన్ని ప్రభుత్వం రెడ్‌జోన్‌లో పెట్టిందని, మైలవరం డ్యాం నుంచి 5 వేల క్యూసెక్కుల నీరు పెన్నానదిలోకి వస్తున్నందున ఎవరూ నదిలోకి దిగవద్దన్నారు. నరహరిపురం గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో బాధితులకు షెల్టర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం సీతారామపురం గ్రామం వద్ద ప్రవహిస్తున్న కుందూ నదిని వారు పరిశీలించారు.

ఖాజీపేట: గత రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న మొంథా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో దివిజా సంపతి, డీఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెన్నానది తీర లోతట్టు ప్రాంతమైన త్రిపురవరం, కొమ్మలూరు, కన్నెలవాగు చెరువు, రావులపల్లె చెరువు, పుల్లూరు చెరువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీవో మైథిలి, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

బద్వేలురూరల్: మొంథా తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్న తరుణంలో మండల స్పెషలాఫీసరు రాజేశ్వరి, ఎంపీడీవో మల్లీశ్వరిలు మండల పరిధిలోని తోతట్టు ప్రాంతాలు, పునరావాస కేంద్రాలు, మెడికల్ క్యాంపులను పరిశీలించారు. అనంతరం కోనసముద్రం చెరువు అలుగు పారుతుండడంతో అక్కడ పరిశీలించి అప్రమత్తంగా ఉండాలన్నారు. వీరబల్లి రెడ్‌జోన్‌లో ఉన్నందున వారు కూడా జాగ్రత్తగా ఉండాలని ఏ సమస్య వచ్చినా వెంటనే అధికారులకు తెలపాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆదినారాయణ పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం: మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో వై.రామచంద్రారెడ్డి, మండల ప్రత్యేకాధికారి నాగయ్యలు తెలిపారు. బ్రహ్మంగారిమఠంలోని సెంటరును పరిశీలించారు. అనంతరం సౌదరివారిపల్లె, గుండాపురం గ్రామాల్లో వెళ్లి చెరవులు, వాగులు వంకలు పరిశీలించారు. తహసీల్దారు కార్తీక్, డిప్యూటీ తహసీల్దారు సాంబశివారెడ్డి, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

